విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
ఆదివారం 21, డిసెంబరు 2025

ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

విశాలాంధ్ర-చింతపల్లి : ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం మండలంలోని పెద బరడ పంచాయతీ కృష్ణాపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం తుని మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన మోతా దుర్గాప్రసాద్, నాగమణి, అయినవిల్లి రమణమ్మ లతో కలిసి ద్విచక్ర వాహనం (స్కూటీ)పై చింతపల్లి నుండి స్వగ్రామానికి వెళుతుండగా కృష్ణాపురం సమీపంలో ఆగి ఉన్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో గాయపడిన క్షత గాత్రులను హుటాహుటిన చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



కొల్లాపూటు పంచాయితీ బీటీ రోడ్ల దశ మారేనా?

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండలంలో గల కొల్లాపూటు గ్రామ పంచాయితీ పరిధిగల బిత్రగండ, వై.కొల్లాపూటు, బొడ్లమామిడి గ్రామాలకు గత వైసిపి ప్రభుత్వ హయంలో బీటీ రోడ్డులు మంజూరు అయ్యాయి.అది దక్కించుకున్న గుత్తేదారుడు పెద్ద మెట్లు గ్రావెల్ వేసి రోలర్‌తో పూర్తిస్థాయి తొక్కించకుండా వదిలేయడంతో పెద్ద కాంక్రీట్ మెట్లు బయటకి తేలి వాహన దారులకు పార్థసారథారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని గ్రామస్తులు వాపో తున్నారు. గ్రామాల్లో అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వాహనాల్లో ఎక్కించు కొని తీసుకెళ్లడం జంకుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోమార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు.మా గ్రామాల గిరిజనుల కష్టాలను అనుసరించి ఇప్పటి కూటమి ప్రభుత్వం అయినా చొరవ చూపి మూడు గ్రామాలకు బిటి రోడ్లు నిర్మాణానికి వేగవంతం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పరిరక్షించాలి

సిపిఐ జిల్లా సమితి సభ్యులు కూడ రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర-పాడేరు : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ పాడేరు మండలం ముల్లుమెట్ట గ్రామంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు కూడ రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిరాశన చేపట్టారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ చట్టం రద్దు చేసి వీబీ జీ రామ్‌జీ బిల్లు- 2025 ను కేంద్రం తీసుకు వచ్చిందన్నారు. విపక్షాలు వ్యతిరేకించినా, బలవంతపు ఈ బిల్లుకు ఆమోదముద్రవేశారన్నారు. మహాత్మాగాంధీ పేరును తొలగించడమే, కాకుండా ఉపాధి హామీ హక్కును నీరుగార్చి గ్రామీణ కూలీల ఉపాధి హక్కును దెబ్బతీసే కుట్ర పన్నుతున్నారు. టీడీపీ, జనసేన పార్టీలు రాజ్యసభలో వ్యతిరేకించాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకరంగా నీరుగార్చే కుట్రలను వ్యతిరేకించాలని,2005 సంవత్సరం వామపక్ష ఉద్య మాల ఒత్తిడితో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని, కేంద్రం సాధారణ సంక్షేమ పథకంగా మార్చే ప్రయత్నాలు చేయడాన్ని ఆయన ఖండించారు. వ్యవసాయ సంక్షోభంలో కనీసం 200 పనిదినాలు కల్పించాలని రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో వ్యవసాయం అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన పేదలకు చట్టం జీవనాధారమణి, మోదీ ప్రభుత్వం భూస్వాములు, పెత్తందార్ల ఒత్తిళ్లకు తలొగ్గి ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, ఉపాధి చట్టాన్ని రక్షించుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంతాల కృష్ణ, విమల, స్వరూప, బాలరాజు, సుబ్బారావు, వినీత్, వరుణ్, తనీష్ తదితరలు పాల్గొన్నారు.

నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు రక్తదాన శిబిరం

మండల అధ్యక్షుడు "బడుగు రమేష్ బాబు"

విశాలాంధ్ర-కొయ్యూరు : వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన పుట్టినరోజు ను పురస్కరించుకొని ఈ నెల 21న మండల కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది అని కొయ్యూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు బడుగు రమేష్ బాబు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో రమేష్ బాబు మాట్లాడుతూ మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో ఆదివారం ఉదయం పదిగంటలకు రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందన్నారు. ఈ వ్యక్తిగత శిబిరానికి మండలంలో ఉన్న ప్రజా ప్రతినిధులు వైయస్ఆర్పి నాయకులు అభిమానులు వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పంచాయతీల అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న నాయకులు హాజరై ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు పిలుపునిచ్చారు.

రావిమానుపాలెం పివిటిజి వీధిలో మంచినీటి సమస్య పరిష్కారం

సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి

విశాలాంధ్ర-కొయ్యూరు :ఎన్నో ఏళ్లుగా మంచినీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రావిమాని పాలెం ప్రజలుకు అధికారులు ఇచ్చిన మాట ప్రకారం మంచినీటి సమస్య పరిష్కారం చేశారని వెలగల పాలెం సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి తెలిపారు. మండలంలో వెలగల పాలెం పంచాయితీ పివిటిజి గ్రామమైన రావిమాను పాలెం లో నివాసం ఉంటున్న గిరిజనులు ఎన్నో ఏళ్లుగా నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని తెలిపారు .అయితే గతంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ కరుణ అలాగే జేఈ సాయి తమ ప్రాంతంలో పర్యటించి మంచి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఇచ్చిన మాట ప్రకారం మంచినీటి బోరును ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించార ని తెలిపారు. శనివారం మంచినీటి బోరును గ్రామస్తులు సమక్షంలో ప్రారంభించార న్నారు ఈ. సందర్భంగా సంబంధిత అధికారులకు సర్పంచ్ మరియు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . మంచినీటి సమస్య పరిష్కారం కావడంతో పివిటిజే గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కూడా కొండమ్మ పంచాయతీ వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాశితుల సమస్యలపై ఎస్టీ కమిషన్ చైర్మన్ ఉన్నత స్థాయి సమీక్ష

విశాలాంధ్ర-రంపచోడవరం : పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధితుల అర్హతలను బట్టి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు, అక్రమ క్వారిల నిర్మూలన, అర్హులైన గిరిజన తెగల వారికి కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు, వివిధ గ్రామాలలో పీసా గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేయుటకు ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి, ఎస్టీ కమిషన్ మెంబర్ గొర్లె సునీత, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, ఎల్ ఎం సి స్పెషల్ కలెక్టర్ సరళ వందనం 11 మండలాలకు సంబంధించిన తహసిల్దారులతో, ఎస్‌డిసితో, పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులతో అదేవిధంగా వివిధ గిరిజనులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ యస్. బొజ్జిరెడ్డి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన దేవీపట్నం మండలంలో 44 గ్రామాల బాధితులకు ఆర్ అండ్ ఆర్ కాలనీలు గిరిజనులకు, గిరిజ నేతలకు ఎక్కడెక్కడ ఏర్పాటు చేసింది అదేవిధంగా అర్హులైన ముంపు బాధితులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి అర్హతలను బట్టి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని ఆయన అన్నారు. ముంపు బాధితులకు 18 సంవత్సరాల ప్యాకేజీ వారి అర్హతలను బట్టి ప్యాకేజీ మంజూరు చేయాలని ఆయన అన్నారు. గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ ఎన్ని ఎకరాలు ఏర్పాటు చేసింది ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేసింది ఆయన ఆరా తీశారు. పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితుల ఆర్ అండ్ ఆర్ కాలనీలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ ముంపునకు గురైన ఇంకా ఎన్ని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఏర్పాటు చేయవలసి ఉన్నది ఇంకా గిరిజనులకు ల్యాండ్ టు ల్యాండ్ ఎన్ని ఎకరాలు కావలసి ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో బినామీల అక్రమ క్వా రీలు నిర్మూలించాలని ఆయన అన్నారు. ఒక్కొక్క మండలంలో ఎన్ని ఇసుక ర్యాంపులు ఉన్నది ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో వివిధ గిరిజన తెగలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారి అర్హతను బట్టి పూర్తిస్థాయిలో పరిశీలించి ఎటువంటి ఇబ్బంది లేకుండా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు.ఏజెన్సీ 11 మండలాల్లో ఆయా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొనుటకు పిసా గ్రామసభలు పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు. వివిధ ఆర్ అండ్ ఆర్ కాలనీలకు సంబంధించిన గిరిజనులు మాట్లాడుతూ ప్రతి ఆర్ అండ్ ఆర్ కాలనీలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ స్పందించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్. వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి.కనకరాజు, తహసిల్దార్లు సిహెచ్ శ్రీనివాసరావు, దొరకయ్య,కరక సత్యనారాయణ, వేణుగోపాల్,ఎ. సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దారులు శ్రీధర్, త్రిమూర్తులు, రవీంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటికి ముస్తాబవుతున్న శ్రీ సీతారామాలయం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో వెలసియున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి ఆలయం రాబోవు వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారామచంద్రస్వామి వారి ఆలయ దేవస్థాన చైర్మన్ పెందుర్తి సుధాకర్ (సుధా) ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీరామ ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణలతో దేదీప్యమానంగా అలంకరించారు. అలాగే సీతారామచంద్రస్వామివారిని దర్శించుకునేందుకు, తెప్పోత్సవాన్ని తిలకించేందుకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలను మెరుగుపరచండి

ఎంఈఓ2 గెన్ను

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : చిన్నారుల్లో విద్యా ప్రమాణాల మెరుగు పరచాలని మండల విద్యాశాఖ అధికారి-2 గెన్ను అన్నారు కిలోగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో" మాసాంతర క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించాలి ప్రతిఒక్క చిన్నారి బడిలో వచ్చే విధంగా చూడాలన్నారు. రికార్డుల నిర్వాహణతోపాటు పిల్లల హాజరు శాతాన్ని పెంచా విద్యాభివృద్ధిని పెంపొందించాలని చెప్పారు. సమయపాలన, చిన్నారుల్లో విద్యా ప్రగతియే లక్ష్యంగా పని చేయాలని ఆయన కోరాడు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతతోనే ఆరోగ్యం

ఎంపీడీవో ప్రేమ్‌సాగర్

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : ఆరోగ్యకర జీవన శైలిని అవలంభించడడినికి స్వచ్ఛతతోనే సాధ్యపడుతుందని ఎంపీడీఓ ప్రేమసాగర్ అన్నారు. మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర-స్వచ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించి, మూడు రోడ్ల కూడలిలోని జాతీయ రహదారిలో మానవహారాన్ని చేపట్టి ప్రతిజ్ఞను చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పం తో గ్రామాలు స్వచ్ఛత ఉండాలనే ఆకాంక్షతో పనిచేస్తున్నాయన్నారు స్వచ్ఛతకు సమన్వయంతో కలిసి ముందడుగు వేసి గ్రామాల పరిశుభ్రతకు తోడ్పాటునిద్దామని ఆయన పిలుపునిచ్చారు. సచివాలయ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-గంగవరం : గంగవరం శనివారం మోహనపురం గ్రామం, మోహనపురం పంచాయతీ, గంగవరం మండలం, రంపచోడవరం అసెంబ్లీ, ఆరుకు పార్లమెంట్, అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఆంధ్ర వనవాసి కల్యాణాశ్రమం ద్వారా, వార్డెన్ వీరాపురెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో డా..శ్రీనివాస్ మాట్లాడుతూ అడవులు సంరక్షణ చాలా అవసరమని, అడవుల్లో అగ్గిపెట్టి కాల్చడం మహా పాపమని చెప్పారు, ఈ శిబిరంలో 126 మందికి తనిఖీ చేసి మందులోవ్వడమైనది, ఈ కార్యక్రమంలో వనవాసి కార్యకర్తలైన యమ్. శ్రీనివాస్, పి. సింహాచలం, కాటంరెడ్డి మాస్టర్, యమ్.ఇ. ఓ., మొదలగువారు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో డేవిడ్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడం, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుంచి జి.మాడుగుల మూడు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకొని పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. రహదారులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచాలని, చెత్తను వేరు చేసి పారవేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. ర్యాలీ అనంతరం మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛత సందేశాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించి, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమూహ బాధ్యతగా స్వచ్ఛతను పాటించాలని ఎంపీడీవో డేవిడ్ రాజు పిలుపునిచ్చారు. పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు దూరమవుతాయని, గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజకుమార్ విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ, ఆర్డబ్ల్యూఎస్ జే విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి బాబురావు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు,స్థానికులు పాల్గొని స్వచ్ఛత ఉద్యమాన్ని విజయవంతం చేశారు.

గడుతూరు గ్రామంలో తాగునీటి పథకం ప్రారంభం

సర్పంచ్ కొండపల్లి అప్పలమ్మ ఆధ్వర్యంలో ప్రజలకు ఊరట

విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలంలోని గడుతూరు గ్రామంలో సర్పంచ్ కొండపల్లి అప్పలమ్మ ఆధ్వర్యంలో తాగునీటి పథకాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలనే ఉద్దేశంతో 15వ ఆర్థిక సంఘం నిధులు వెచ్చించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ పథకంతో గ్రామంలోని ఇళ్లకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా అవుతుండటంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు గ్రామస్తులు తాగునీటికి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గ్రామస్తులు తెలిపారు. కొత్తగా ప్రారంభించిన తాగునీటి పథకంతో ఆ సమస్యలు పూర్తిగా తీరాయని అన్నారు. శుభ్రమైన నీరు అందుబాటులోకి రావడంతో ఆరోగ్య సమస్యలు కూడా తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోమటి చిన్నయ్యతో పాటు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 'ముస్తాబ్' కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-పాడేరు : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శనివారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, తలార్ సింగి లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ముస్తఫా కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలోని వసతులు,తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించారు. వారి అభ్యసన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. మౌలిక సదుపాయాలు: మధ్యాహ్న భోజన నాణ్యత, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముస్తాబ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అద్దం దువ్వెన వాష్ బేసిన్, ఆరోగ్య పరికరాలును పరిశీలించారు. 'ముస్తాబ్' ప్రోగ్రాం గురించి జిల్లాలోని అన్ని పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు 'ముస్తాబ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాఠశాలలను రాష్ట్రంలోనే అత్యుత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దడం దీని ప్రధాన ఉద్దేశం. పాఠశాలల ప్రాంగణాలు శుభ్రంగా ఉండటంతో పాటు, గోడలకు పెయింటింగ్స్, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం. డిజిటల్ విద్యా బోధనకు ప్రాధాన్యత ఇవ్వడం, గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్య అందాలి. ఏఎస్ఆర్ జిల్లాలోని స్కూళు రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలవాలి. 'ముస్తాబ్' కార్యక్రమం ద్వారా ప్రతి స్కూల్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా సిబ్బంది నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పి బి కె పరిమల, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ కె రామక ృషా?రావు, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ముస్తాబుగా ఉంటేనే ఆరోగ్యకరం

ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి స్మరణ్‌రాజ్

విశాలాంధ్ర-రంపచోడవరం : ఏజెన్సీలో ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థి ప్రతిరోజు ముస్తాబుగా ఉంటే మంచి ఆరోగ్యకరంగా ఉంటారని రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శనివారం రంపచోడవరం మండలం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల ఇర్లపల్లిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముస్తాబు ప్రోగ్రాం ప్రారంభోత్సవానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో ప్రతి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో, ఏకలవ్య పాఠశాలలలో, కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో చదువుచున్న బాలబాలికలు ప్రతిరోజు ఉదయం లేవగానే కాలకృత్యాల అనంతరం క్లాస్ రూమ్ లోకి వెళ్లే ముందు ముస్తాబు అవి ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఏ రోజుకారోజు పాటల చదువుకొని పై తరగతిలకు వెళ్లాలని ఆయన అన్నారు. గోర్లు పెరిగిన వెంటనే ఎప్పటికప్పుడు గోర్లు కట్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఆశ్రమ పాఠశాలలో ప్రాంగణంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన కాస్మెటిక్స్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు సంపాదించుకునే విధంగా ప్రతి విద్యార్థి ముందుకు సాగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, సహాయక అధికారి జె.శంభుడు, ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

5 సం.లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఈ నెల 21వ తేది ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమనికి ముందుగా అవగాహన ర్యాలీని ఈరోజు ఉదయం జిల్లా కలెక్టర్ పాడేరు ఐ.టి.డి.ఏ కార్యాలయ ఆవరణలో జెండా ఊపి పల్స్ పోలియో ర్యాలీను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ పోలియో రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకుగాను అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాలలోపు చిన్నారులందరికి విధిగా పోలియో వేయించాలని పిలుపునిచ్చారు. ఈనెల 21, 22, 23, తేదీల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇతర కారణాల వలన రేపు అనగా 21 న (ఆదివారం రోజు) పోలియో చుక్కలు వేయించుకోలేని పిల్లలకు ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి వంద శాతం పోలియో చుక్కలు వేయడం పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన చిన్నారుల తల్లిదండ్రులను అవగాహన కలిపించి పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పల్స్ పోలియో కార్యాక్రమంపై గోడ ప్రతులు, బ్యానర్లు, పోస్టర్లు అతికించాలని అవగాహన కార్యాక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలని తెలియజేసారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధి 64 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అర్హులైన 0 - 5 సంవత్సరాల 1,29,959 మంది చిన్నారులను లక్ష్యంగా వ్యాక్సీన్ వేయడం జరుగుతుందన్నారు. ఇందుకు మొత్తం 2,506 బూత్ లను ఏర్పాటు చేసి 10,024 మంది వ్యాక్సినేటర్లు, 233 మంది పర్యవేక్షకుల ద్వార నిర్వహించడం జరుగునని, 37 ట్రాన్సిట్ పాయింట్లు, 74 సంచార బ ృందాలను అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. వలస కార్మిక ప్రాంతాలు, నిర్మాణ స్థలాలు, ఇటుక బట్టీలు వంటి 39 హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ఇందుకోసం 1.82 లక్షలకు పైగా డోసులు అందుబాటులో ఉంచడం జరిగిందని, 73 కోల్డ్ చైన్ యూనిట్లు సిద్ధం చేశామని వివరించారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-చింతూరు : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాకరంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూర్యఘర్ వన ఐశ్వర్య గ్రీన్ ఎంటర్ప్రైజెస్ మేనజింగ్ డైరెక్టర్ లు శరత్ చంద్ర, రాజేష్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సూర్య ఘర్ పథకం స్లాబ్ ఇండ్ల పైన, సిమెంటు రేకు ఇళ్ళ పైన సులభంగా అమర్చుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ పథకంలో ప్రతి ఇంటికి 3 కే వి ఇన్స్టాల్ చేస్తారని, దీని యూనిట్ విలువ 2 లక్షల10 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. దీనికి రు 78 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని, మిగతా సొమ్ము కు స్థానిక బ్యాంకులలో రుణ సదుపాయం ఉంటుందని తెలిపారు.పూర్తి వివరాలకు ఎర్రంపేటలోని జి సి సి ఆఫీస్ ముందు గల మా వన ఐశ్వర్య గ్రీన్ ఎంటర్ ప్రైజస్ ఆఫీస్‌లో సంప్రదించాలని, లేదా 9491639491, 9494324349 నెంబర్ల ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఎంపీ చేతులమీదుగా 10 నూతన అంబులెన్స్‌లు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏజెన్సీ మరుమూల ప్రాంతాల నుండి రోగులకు తరలించుటకు, సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను అప్పటి రాజ్యసభ సభ్యులు డాక్టర్ వి. విజయసాయి రెడ్డి పార్లమెంట్ నిధుల సౌజన్యంతో ఏర్పాటుచేసిన 10 నూతన అంబులెన్స్ లను సమకూర్చి అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మ తనూజ రాణి, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఈరోజు పాడేరులోని ఐ.టి.డి.ఏ కార్యాలయం ఆవరణలో ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎంపీ తనూజరాణి మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలను అత్యవసర సమయాల్లో సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్‌లు ఎంతో దోహదపడతాయని గిరిజన ప్రాంత ప్రజలు, రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్ లు ఉపయోగపడతాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేసే దిశగా ఈ అంబులెన్స్ లు ఏర్పాటు జరిగిందని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో ఇప్పటికే పి.హెచ్.సి అంబులెన్స్ లు, 108 అంబులెన్స్ సేవలు, 102 (తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్) వాహన సేవలు, 104 వాహన వైద్య శిభిరాలు, బైక్ అంబులెన్స్ సేవల ద్వార రోగులను సకాలంలో ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుచున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు, ఏం.ఎల్.సి డా. కుంబ రవిబాబు గారు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఎటపాక: 5 సంవత్సరాల పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో ను నిర్మూలించాలని, నిండు జీవితం నకు రెండు పోలియో చుక్కలు అని వైద్యాధికారి శ్రీదేవి, వైద్యాధికారి దేవి నాగ్ అన్నారు.ఈసందర్భంగా శనీవారం గౌరీదేవి పేట లో విద్యార్థుల చేత పల్స్ పోలియో పైన అవగాహనా ర్యాలీ నిర్వహిస్తూ ఆదివారం మీ గ్రామముల లోని బూత్ లలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో ను నిర్మూలించాలని, నిండు జీవితం నకు రెండు పోలియో చుక్కలు అని, ప్రజలు పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేయాలనీ అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహనదారులు తస్మాత్ జాగ్రత్త.!

సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-కొయ్యూరు : వాహనదారులు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అన్ని రికార్డులతో కలిగి ఉండి ప్రయాణాలు కొనసాగించాలని కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలో కేడీపేట శరబండ పాలెం రహదారి మధ్యలో గల భీమవరం చెక్పోస్ట్ వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ వాహనదారులు మితిమీరిన వేగంతో ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. అధికారులు వాహనదారులకు ఫైన్లు వేసేది వారి భద్రత కోసమేనని వాటిని గుర్తించుకొని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలకు సంబంధించిన అన్ని రి కార్డు లతో ప్రయాణాలు కొనసాగించాలన్నారు. ఈ ప్రాంతం నుండి ఎటువంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని చెక్పోస్ట్ వద్ద బస్తీ నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మంప సబ్ ఇన్స్పెక్టర్ శంకర్రావు. హెడ్ కానిస్టేబుల్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాపికొండలకు పోటెత్తుతున్న పర్యాటకులు

విశాలాంధ్ర-దేవీపట్నం : పాపికొండలకు పర్యాటకుల తాకిడి పెరుగుతుంది. ఆదివారం, మంగళ వారం పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అమ్మవారిని దర్శించుకుని పాపికొండల విహారానికి పర్యాటకులు వెళతారు. గతంలో జరిగిన బోటు ప్రమాదాల దృష్ట్యా నిర్దిష్ట సమయంలో బోటు పాయింట్ నుంచి బోటు లు సాయంత్రం నిర్దిష్ట సమయంలో గమ్యాన్ని చేరాలని అధికారులు ఆంక్షలు విధించటంతో పర్యాటకులకు వెళ్లి తిరిగి రావటానికే సమయం సరిపోతుంది. గోదావరికి ఇరువైపులా ఉన్న పాపికొండల అభయారాణ్యాలు దట్ట మైన కొండల సమూహం పచ్చని చెట్లు చూపారుల్ని కనువిందు చేస్తాయి. పోలవరం ప్రాజెక్టుతో ఖాళీ చేసిన గ్రామాలు వాటి శిదిలాలు పర్యాటకులను ఆకర్షస్తున్నాయి. అలనాడు అగ్ర నాయకులు తీసిన అనేక సినిమాలు ఇక్కడే అని చెప్పుకునేందుకు అలనాటి జ్ఞాపకాలు శిదిలాలు నేటికీ దర్శమిస్తాయి. ఇటీవల ప్రభుత్వం కూడా అమ్మవారిని యధావిధిగా అదే ప్రదేశం ఉంచి చుట్టూ ప్రహరి గోడ నిర్మెంచేందుకు నిధులు కూడా మంజూరు చేయడం తో గొందూరు సోదే వారి ఆడపడచుగా గుడి ని ఎక్కడకు తరలించకుండా అక్కడనే ఉంచి మరొక గ్రామ దేవత గా అమ్మవారికి సముచిత స్థానం ఇచ్చి ప్రభుత్వం గుర్తించటం తో ఆ గ్రామ గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్.టి.ఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

మెగా వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-దేవీపట్నం : ఆదివారం 9:00గంటల నుండి నారా భువనేశ్వరి గారి ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు ఎన్ టి ఆర్ మెమోరియల్ ట్రస్ట్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు నియోజకవర్గం లో ఉన్న ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ ఉచిత వైద్య శిభిరానికి విచ్చేయాలని కోరడమైనది. ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, నెఫ్రలాజీ, ఆర్థోపెడిక్, మరియు యురాలాజీ కి సంబందించి వైద్య సేవలు అందిచడం జరుగుతుంది. ఏజెన్సీ ప్రాంతం లో ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి కూటమి నాయకులు ఈ సమాచారం ప్రజలోకి వెళ్లే కృషి చేయాలి అని కోరడమైనది.భోజన సదుపాయంం కలదు.

గొంటువానిపాలెంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-అడ్డతీగల : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహించాల్సిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అడ్డతీగల మండలం గొంటువానిపాలెంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, గొంటువానిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో కుమార్ మాట్లాడుతూ పర్యావరణ సవాళ్లు, సమస్యల పరిష్కారానికి పాఠశాలల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రజలు భాగస్వాములై పరిశుభ్రతను పాటించడమే స్వచ్ఛాంధ్ర దినోత్సవం లక్ష్యమని వివరించారు.పారిశుధ్య కార్మికులు, అనధికార వ్యర్థాల కార్మికులను గుర్తించి వారిని వ్యవస్థాపక పాత్రలుగా తీర్చిదిద్దేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాల స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నైపుణ్య పోటీలు నిర్వహిస్తూ, ప్లాస్టిక్ వాడకం తగ్గించడంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా గ్రామంలోని దుకాణాలకు వెళ్లి, సరుకులు కొనుగోలు చేసే సమయంలో గుడ్డ లేదా నారా సంచులు మాత్రమే వినియోగించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటే ప్లాస్టిక్ నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ రోజుకు మూడు పూటలా చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డతీగల : రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వఛోఆంధ్ర కార్యక్రమం శనివారం అడ్డతీగల గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధులు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పనులు చేపట్టి ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ప్రజలు స్వఛతేను తమ రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వఛోఆంధ్ర లక్ష్యం సాధ్యమవుతుందని వారు తెలిపారు.

ఘనంగా హిందు సమ్మేళనం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : గ్రామం, శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో హిందు సమ్మేళనము కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఆర్ఎస్ఎస్ సంస్థ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందు సంఘాలన్నీ కలిపి ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు హిందు ధర్మ ప్రచారకర్త బివివిఎస్ఎన్ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రికి చెందిన విభాగ్ ధర్మ ప్రచారక్ జగన్నాద్ మాట్లాడుతూ హిందువుల ప్రస్తుతం ప్రపంచంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా మన మత ఆచార వ్యహారాలను మనమే కాపాడుకోవాలని, హిందువులు ఐకమత్యంగా లేక పోతే మనుగడ ఉండదని తెలిపారు. రాజవొమ్మంగి మండలంలో పలు గ్రామలనుండి హిందు బంధువులు వేలాదిగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,తదుపరి ఈ కార్యక్రమం ఈ నెల 26న చికిలింత, 28న కింద్ర గ్రామాలలో బారి ఎత్తున నిర్వహిస్తున్నట్లు గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ సభ్యులు వల్లాల ఆదినారాయణ రెడ్డి, ఈక లక్ష్మి,కినపర్తి రాజబాబు, విహెచ్పి అధ్యక్షులు వీరంరెడ్డి పాలుబాబు, పుసం మల్లుదొర, చోడి శివకాసి, చలుమూర్తి విశ్వనాదరెడ్డి, ఆలయ ధర్మకర్త సత్యనారాయణ రాజు దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-రంపచోడవరం : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో చేప డుతున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా రంపచోడవరం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలను నిర్వహించామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వి.రమణ తెలిపారు. చిత్రలేఖన%శీ% పోటీల్లో మొదటి బహుమతి ఏ మధుర దీప్తి పదో తరగతి రెండవ బహుమతి ఎం ధారవాణి, మూడవ బహుమతి ఇస్తారా త్రై, వ్యాసరచన పోటీలలో మొదటి స్థానం కె సిరీ స్పందన రెండో బహుమతి హారిక సౌజన్య మూడో బహుమతి వినీలలు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ కె. నాగ సంతోషి విద్యుత్ శాఖ సిబ్బంది ప్రసాద్, షాలోము రాజు విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలియోని నిర్మూలిద్దామంటూ ర్యాలీ

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి వైద్యసిబ్బంది శనివారం పోలియో నిర్మిలిద్దాం అంటూ ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు, అనంతరం కూడలి వద్ద మానవహారం చేపట్టి నిండు జీవితానికి రెండు చుక్కలు,పొలియోని నిర్మూలిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఆదివారం జరిగే పొలియే చుక్కల కార్యక్రమంలో 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు,హెల్త్ అసిస్టెంట్లు,స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోపై విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-అడ్డతీగల : శుక్రవారం అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిసెంబర్ 21న జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఐసిడిఎస్ సిబ్బందికి మరియు ఏ.ఎన్.ఎంలతో అడ్డతీగల ఎంపీడీవో కుమార్ సమావేశం నిర్వహించారు. పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి అధికారులు అందరూ ప్రజలలో అవగాహన కలించాలని ఎంపీడీవో తెలిపారు. ఏఏ గ్రామాల్లో పల్స్ పోలియో బూత్‌లు ఏర్పాటు చేస్తున్నారో అక్కడ పంచాయతీ అధికారులు తగిన ఏర్పాట్లు చేయవలసినదిగా మరియు ముందురోజే 0-5 సంవత్సరాలలోపు పిల్లలు అందరికీ, పల్స్ పోలియో చుక్కలు వేయించాలని టామ్ టామ్ వేయించ వలసిందిగా ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అడ్డతీగల మండలంలో మొత్తం 81 సెంటర్లు వద్ద పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి బూత్‌లోనూ 4 గురు సభ్యులలో అంగన్వాడీ వర్కర్లు కూడా పాల్గొని వారి పరిధిలోగల 0- 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందేలా పని చేస్తామని, ఐసిడిఎస్ సూపర్వైజర్ తెలిపారు. ప్రజలలో పల్స్ పోలియో చుక్కలు వేయడం వల్ల పోలియో వ్యాధి రాకుండా నివారించవచ్చని, అవగాహన కల్పించవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమం 3 రోజులు జరుగుతుంది అని మొదటి రోజు సెంటర్స్ వద్ద,తర్వాత రెండు రోజులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి ఎక్కడైనా పిల్లల పోలియో చుక్కలు అందకపోతే వేయడం జరుగుతుంది అని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామాల్లోనే కాకుండా మారుమూల ప్రాంతాలలో మరియు ఇటుకబట్టీలు, కోళ్ల ఫారాలు, చేపలచెరువుల వద్ద ఉండే నివాసాలు మరియు బస్ స్టాండ్‌ల వద్ద పిల్లలు ఉంటే పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల కు సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమం గురించి చెప్పి అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వరకు పోలియో చుక్కలు వేయడంలో తమ కృషి అందిస్తామని మండల విద్యాశాఖాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, దొరకయ్య , మండల విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాస్ రావ్, దుప్పులపాలెం వైద్యాధికారి ఎం.స్పందన, ఎల్లవరం వైద్యాధికారి ఎం.దేవీ ప్రియాంక, డిప్యూటీ ఎంపిడిఓ వై.గణేష్ బాబు, పాల్గొన్నారు.

అడ్డతీగల : పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన

పెంపొందించేందుకు ఎల్లవరం పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక సీతపల్లి సెంటర్ నుంచి దేవి సెంటర్ వరకు ర్యాలీగా వచ్చిన సిబ్బంది, అనంతరం దేవి సెంటర్ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి పల్స్ పోలియో ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ర్యాలీలో పలువురుమాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి పిల్లవాడికి పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని, రెండు చుక్కలు–నిండు జీవితం' నినాదాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సిహెచ్ వెంకటేశ్వరరావు, సిహెచ్ సి కె వెంకటేశ్వరరావు, ఏఎన్ఎం పి. సత్యవతి, జి. తులసి, ఆశా వర్కర్లు బి. దేవుడమ్మ, ఎస్. యశోద పాల్గొన్నారు. అలాగే ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, హెడ్‌మాస్టర్ ఎం. ఆనంద్ బాబు, వార్డెన్ ఎస్. కృష్ణ, స్థానికులు ఐ. రమణ తదితరులు పాల్గొని ర్యాలీకి మద్దతు తెలిపారు.

మారుమూల గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి

- సప్పర్ల కొత్తూరు గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

- జనసేన పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు బుజ్జిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి/జీ కె వీధి : స్వాతంత్ర్యం సిద్ధించి నేటికీ 78 ఏళ్ళు పూర్తి కావస్తున్నప్పటికీ మన్య ప్రాంతంలోని అనేక మారుమూల గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో గత ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జీకే వీధి మండలంలోని గాలికొండ పంచాయతీ సప్పర్ల కొత్తూరు గ్రామస్థులైన జనసేన పార్టీ నాయకులు గెమ్మెలి. గోపాలరావు, గుంట కోటి ల ఆహ్వానం మేరకు ఆ పంచాయతీలలోని పలు గ్రామాలలో శుక్రవారం పర్యటించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సప్పర్ల కొత్తూరు గ్రామంలో త్రాగు నీటి సమస్యతో పాటు సిమెంటు రహదారుల సమస్య ఆ గ్రామాన్ని పట్టిపీడిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. గుంట కోటి మాట్లాడుతూ గూడెం కొత్త వీధి మండల పరిధిలో ఉన్న మారుమూల గిరిజన గ్రామాల్లో నేటికి గుక్కెడు నీరు అందని గ్రామాలు ఎన్నో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వంలో నైనా ఈ మారుమూల గ్రామాల సమస్యలు తీరేలా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్య మంత్రిగా ఉన్న కొణిదెల పవన్ కళ్యాణ్ నీటి పారుదల శాఖ మంత్రిగా కూడా ఉన్నందున ఆ పార్టీ మండల అధ్యక్షునిగా ఉన్న వంతల బుజ్జిబాబు తమ గ్రామ తాగునీటి,

సిమెంటు రహదారుల నిర్మాణాలకు కృషి చేయాలని ఈ సందర్భంగా సమస్యను బుజ్జిబాబు దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి గిరిజన గ్రామానికి త్రాగునీరు అందించాలన్న సంకల్పంతోనే కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు వివరించడం జరిగిందని బుజ్జిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జీ మాడుగుల మండల గౌరవ అధ్యక్షులు తెరవాడ వెంకట రమణ,చింతపల్లి మండల నాయకులు గుంట చంటి, రాజు, సప్పర్ల కొత్తూరు గ్రామస్తులు కొర్ర రాంబాబు, పూజారి లక్ష్మణ రావు, గెమ్మెల గోపాలరావు, కించె మల్లేశ్వరరావు, కొర్ర రాజారావు, గెమ్మెల సునీల్, కొర్ర కిరణ్, గెమ్మెల రమేష్, గెమ్మెల రాంబాబు, కొర్ర బలరాం, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ వైద్య ఉద్యోగుల బకాయిలపై యూనియన్ ఆగ్రహం

13 నెలల జీతాలు చెల్లించకపోవడంపై వినతిపత్రం

విశాలాంధ్ర-అడ్డతీగల : ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని యునైటెడ్ మెడికల్ & హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రంపచోడవరం డివిజన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఎల్లవరం వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. లాగరాయి పీహెచ్సీలో పనిచేస్తున్న ఇద్దరు ఫార్మాసిస్టులకు గత 13 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు. అలాగే సీతపల్లి పిహెచ్సి స్టాఫ్ నర్స్ శ్రీమతి కె. పెంటాయమ్మకు కూడా జీతాలు చెల్లించకపోవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గత నాలుగేళ్లుగా క్షేత్రస్థాయి ఉద్యోగులకు రావలసిన ఎఫ్ టి ఏ లు, యూనిఫాం అలవెన్సులు, వ్యాక్సిన్ అలవెన్సులు చెల్లించలేదని ఆరోపించారు. ప్రభుత్వ లక్ష్యాలను నిబద్ధతతో సాధిస్తున్నప్పటికీ, ఉద్యోగులపై శ్రమ దోపిడీ, ఆర్థిక దోపిడీ జరుగుతోందన్నారు. ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ సచివాలయ పరిధిలో పనిచేసే ఏఎన్ఎం లకు అదనపు విధులు అప్పగించడం ద్వారా పనిభారం పెంచడం అన్యాయమని తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పదోన్నతులు కూడా అమలు కావడం లేదని ఆరోపించారు. తక్షణమే పెండింగ్ జీతాలు, అలవెన్సులు చెల్లించడంతో పాటు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని యూనియన్ డిమాండ్ చేసింది. లేదంటే ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగ పరిధిలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు పీ. సత్యవతి, ఉపాధ్యక్షుడు బి. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చలికి వణుకుతున్న మన్య ప్రాంత వాసులు..

సింగిల్ డిజిట్‌లో కొనసాగుతున్న ఉష్ణోగ్రతలు...

చింతపల్లిలో 6. 5 డిగ్రీలు. జి మాడుగుల 4.7 కనిష్ట ఉషో?గ్రతల నమోదు..

విశాలాంధ్ర-చింతపల్లి : మన్య ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. దీంతో మన్య ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అల్లూరి జిల్లా చింతపల్లిలో గడిచిన రెండు రోజులుగా కనిష్ట ఉషో?గ్రతలు నమోద య్యాయి. ఈ మేరకు చింతపల్లిలో గురువారం 7.5 జి మాడుగుల 4.1 కాగా శుక్ర వారం చింతపల్లిలో 6.5 డిగ్రీలు, జి మాడుగుల 4.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు ఉండడంతో ఈ ప్రాంతీయులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. అదే క్రమంలో శనివారం కూడా చింతపల్లిలో 6.

ఐదు డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు నమోదై ఉదయం 10 గంటలవుతున్నప్పటికీ మంచు కురవడమే కాకుండా చలి తీవ్రత కూడా అధికమైంది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, లైట్ల వెలుగులో తమ ప్రయాణాలను కొనసాగిస్తున్నారు. సాయంత్రం 4 గంటల నుంచే శీతలగాలులు వీస్తుండడం, మంచు దట్టంగా కురుస్తుండడంతో చిన్నారులు, వృద్ధులు, ఉదర, శ్వాస కోస సంబంధ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా ఉన్ని దుస్తులకు గిరాకీ ఏర్పడింది. రాబోవు నాలుగైదు రోజులు ఇదేవిధంగా కనిష్ట ఉషో?గ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

నేడు పల్స్ పోలియో కార్యక్రమం

అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేళ్ల పిల్లల వరకు.

శత శాతం లక్ష్యంగా ఏర్పాట్లు పూర్తి చేసిన వైద్య ఆరోగ్య శాఖ

విశాలాంధ్ర-చింతపల్లి : ఏజెన్సీలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు మన్య ప్రాంతంలో నిర్వహించబడుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వాటి పరిధిలో ఉన్న గ్రామాలలో అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్ల లోపు పిల్లల వరకు పోలియో చుక్కలు వేసేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే ఏజెన్సీలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పల్స్ పోలియో కార్యక్రమాలకు సంబంధించిన వ్యాక్సిన్ తో పాటు ఇతర ఐ. ఈ. సి సామాగ్రిని ఆ శాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేశారు/ అందించారు. ఇందులో భాగంగా పల్స్ పోలియో కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను సమావేశాలు కూడా నిర్వహించి గ్రామాల్లో అవగాహన పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఆ శాఖ వైద్యాధికారులు , సిబ్బంది పల్స్ పోలియో ఏర్పాట్లలో నిమగ్నమ య్యారు.. ఈ మేరకు చింతపల్లి మండలం లోని లంబసింగి, తాజంగి లోతుగెడ్డ, కోరుకొండ, గూడెం కొత్తవీధి మండలాల్లో సీలేరు, దారకొండ, సప్పర్ల గూడెం కొత్త వీధి జర్రిల ఆర్ వి నగర్‌తో పాటు పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరిధిలోని అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరా లలోపు పిల్లల వరకు పోలియో వ్యాక్సిన్ ను శత శాతం అందించేందుకు ప్రణాళిక రూపొందించు కొనే కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పల్స్ పోలియో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య

కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.అఖిల్, ప్రభుత్వ హోమియో వైద్యాధికారిణి డాక్టర్ బి.సృజనరాయ్, హెల్త్ సూపర్ వైజర్ యన్ త్రినాధ్ ఆధ్వర్యంలో ఆదివారం జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం శతశతం విజయవంతం చేయడానికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదేళ్ల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని చెప్పారు. ఈ సందర్భంగా సీలేరు ప్రదాన రహదారిపై మానవహారం నిర్వహించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అని నినదించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పిహెచ్సి సిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు.

జి.కె.వీధి : మండలంలోని 21వ తేదీన నిర్వహించే పోలియో చుక్కల కార్యక్రమంలో రింతాడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా చుక్కలు వేయించాలని జనసేన ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్ సూచించారు. పుట్టిన ప్రతి బిడ్డకు ఐదేళ్లపాటు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించా లన్నారు. 21న ఆదివారం ఆరోగ్య కేంద్రాలలో కాకుండా మారుమూల గ్రామాలకు ఇంటివద్దకే వెళ్లి పిల్లలకు చుక్కల మందు వేయించేలా మెడికల్ అధికారులు ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఎటపాక : అల్లూరి జిల్లా. దేశ భవిష్యత్తును అంధకారం చేసే పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని,పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ,లక్ష్మీపురం వైద్యాధికారులు డా.మురళీకృష్ణ ,డా.ప్రసన్నలక్ష్మి,పిలుపునిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు, లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం నింపేందుకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ, ఆదివారం (నేడు) నిర్వహించ తలపెట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0 నుండి 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు

వేయించాలని కోరారు. "పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు రెండు చుక్కలే రక్ష" అని, ఏ ఒక్క బిడ్డ కూడా ఈ కార్యక్రమం నుండి విస్మరించబడకూడదని వారు నొక్కి చెప్పారు. ర్యాలీ పొడవునా సిబ్బంది "నేడే పల్స్ పోలియో.. మరువకండి", "అంగవైకల్యం లేని సమాజాన్ని నిర్మిద్దాం" అంటూ నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు.ర్యాలీ అనంతరం పీహెచ్‌సీ ప్రాంగణంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడటమే తమ తొలి ప్రాధాన్యతని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్‌వీ, ఎంఎల్‌హెచ్‌పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు మరియు పీహెచ్‌సీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే 'సా సా' ప్రధాన లక్ష్యం

- చింతపల్లి లో ఘనంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

- ఎంపీడీవో సీతామహాలక్ష్మి.

విశాలాంధ్ర-చింతపల్లి : పరిసరాల పరిశుభ్రతకు స్వఛో ఆంధ్ర- స్వఛో దివస్ (సా సా) కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వఛో ఆంధ్ర- స్వఛో దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం చింతపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందతరేగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక పాఠశాలల పరిసరాల్లో ఆయా శాఖల సిబ్బంది శ్రమదానం చేసి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రపరచడం ద్వారా స్వఛతేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పెదిరెడ్ల బేతాళుడు, టిడిపి చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బాలక ృష?, కూటమి పార్టీలకు చెందిన ఇతర నాయకులు, మండల విద్యాశాఖ అధికారి పనసల ప్రసాద్, సచివాలయ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు సహకారం అందించారు. పరిశుభ్రమైన పరిసరాల ద్వారానే ఆరోగ్య వంతమైన సమాజం సాధ్యమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

వాజ్‌పేయి విగ్రహ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహ నిర్మాణానికి పార్వతీపురం పట్టణ బెలగాంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శంకుస్థాపన చేశారు శనివారం ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పూజలు చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర నిర్మాణ పనులు త్వరగా పూర్తి కావడానికి నాయకులకు మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వాజ్ పేయి దేశానికి అందించిన సేవలను ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్వచ్ఛ సర్వేక్షన్ 2026 లో పార్వతీపురం పట్టణానికి ర్యాంకు సాధించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పట్టణ ప్రజలు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. మూడో శనివారం సందర్భంగా పార్వతీపురం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. కాలువల్లో పూడికలు లేకుండా చూడాలని తడి పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి అందించాలని సూచించారు. పూర్వం ప్రజలు కోనేరులో నీటిని నేరుగా తాగినప్పటికీ ఎలాంటి అనారోగ్యాలు దరిచేరలేదని, ఇప్పుడు పరిశుద్ధ నీరు కొనుక్కుని తాగాల్సివస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ ఫలితాలు ఆశించిన అంతగా లేవన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చేవరకు పారిశుధ్యం మెరుగుపడే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తం కాకపోతే భవిష్యత్ తరాలు ప్రమాదంలో పడతాయని పేర్కొన్నారు. పారిశుధ్య మనలను పక్కాగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కిషోర్ కుమార్ అధికారులు, కౌన్సిలర్స్, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులను బాల కార్మికులుగా మార్చడం దారుణం

- రావాడ రాంబద్రాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలపై తక్షణ దర్యాప్తుచేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఐసిడిఎస్ పి.డి. కనకదుర్గకు ఫిర్యాదు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గిరిజన విద్యార్థులను కార్మికులుగా మార్చవద్దని విద్య నేర్చుకోవడానికి తల్లిదండ్రులకు కుటుంబీకులకు వదిలి వస్తున్న చిన్నారులను తోటపనులకు ఉపయోగించుకునే కార్మికులుగా చేయడం విద్యా వ్యవస్థకే మచ్చని ఇటువంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్ అన్నారు. రావడరాంబద్రాపురం గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు పుస్తకం పట్టుకోవాల్సిన వయస్సులో పార పట్టుకొని కూలీలుగా పని చేయాల్సిన పరిస్థితి నెలకొనడం అత్యంత దారుణమైన విషయం అని (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్)ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా ఖండిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదువుతున్న 6వ తరగతి గిరిజన విద్యార్థులను స్కూల్ పని గంటలలోనే తరగతులకు పంపకుండా వాళ్ళ పార పట్టుకొని భౌతిక శ్రమ చేయించడం,వారిని బలవంతంగా పనులకు ఉపయోగించుకోవడం బాల కార్మికత్వానికి స్పష్టమైన ఉదాహరణ అయన పేర్కొన్నారు. ఇది భారత రాజ్యాంగానికి,చైల్డ్ లేబర్ నిషేధ చట్టాలకు,బాలల హక్కుల చట్టాలకు పూర్తిగా విరుద్ధం అని స్పష్టం చేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత కలిగిన హెడ్‌మాస్టర్ మరియు వార్డెన్‌లు తమ విధులను విస్మరించి, గిరిజన విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం అత్యంత తీవ్రమైన నేరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. స్కూల్ సమయాల్లో పిల్లలతో శారీరక శ్రమ చేయించడం వల్ల వారి చదువు, మానసిక అభివృద్ధి, ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తో ఈ విధమైన పనులు చేయించడం, ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించింది. గిరిజన విద్యార్థులకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థే వారిని కార్మికులుగా మార్చడం అత్యంత బాధాకరమని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన హెడ్‌మాస్టర్ మరియు వార్డెన్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఏఐఎస్ఎఫ్ నాయకులు (ఐసిడిఎస్) పి.డి. కనకదుర్గ కు కలిసి శనివారం వినతి పత్రం అందజేసి,గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై స్పందించిన పిడి సంబంధిత అధికారులకు పంపించి దర్యాప్తు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. గిరిజన విద్యార్థులకు న్యాయం జరగకపోతే, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వికాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో ఎక్సైజ్ దాడులు

బెల్లపు ఊట, నాటు సారా ధ్వంసం

విశాలాంధ్ర- పార్వతీపురం టౌన్ : ప్రొహిబిషన్ & ఎక్సైజ్ డైరెక్టర్, మంగళగిరి వారి సూచనల మేరకు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరిండెంట్ వారి ఆధ్వర్యంలో ఆంధ్ర ఒడిశా, కోరాపుట్ జిల్లా హతిగడ,కర్లీ హతిగడకాలనీ గ్రామాలలో శనివారం అంతర్రాష్ట్ర దాడులు నిర్వహించి 6,800 లీటర్ల బెల్లపు ఊటను, 150 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేయడం జరిగిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ శిరీష తెలిపారు. ఈ దాడుల్లో ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్, పార్వతీపురం, బొబ్బిలి, గజపతినగరం సీతానగరం, ఎన్ఫోర్స్మెంట్ విజయనగరం, ఈఎస్‌టిఎఫ్ పార్వతీపురం, విజయనగరం బీఎంపీపీ సాలూరు, సిబ్బంది పాల్గొన్నారన్నారు. ఈ దాడుల్లో ఒడిశా ఎక్సైజ్ పోలీసులు నాలుగు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి తన ప్రధాన అజెండా

ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ప్రధాన అజెండా అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. శనివారం నాడు మండల కేంద్రంలో సువర?ముఖి నదిపై వంతెన ట్రయల్ రన్ తో పాటు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అమలు చేయడంపై దృష్టి సారించానన్నారు. అన్ని రంగాలలో నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు నియోజకవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన ప్రజా ప్రతినిధులు,నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్నేహకళా సాహితికి అంధవరపు కుర్చీలు వితరణ

విశాలాంధ్ర-కురుపాం : స్నేహ కళా సాహితి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని కళా సాహితీ సభ్యులు మాజీ జడ్పి టీసి అందవరపు కోటేశ్వరరావు అన్నారు. శనివారం సభ్యుల సమావేశం ప్రతేకంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇకపై సాహితీ సమావేశా లు విరివిగా నిర్వహించాలని కోరారు అలాగే సభ్యులు కోసం 30 కుర్చీలను , భవానికి అవసరమైన ఫ్యాన్ , విద్యుత్ సామాగ్రి విరాళం గా ఇచ్చారు. కురుపాం ఉపసర్పంచ్ ఆదిల్ భవనానికి అవసరమైన పెయింటింగ్ లు విరాళం గా అందించారు. ఈ కార్యక్రమం లో గోవింద కృష్ణా రావు, జామి దేవి ప్రసాద్ ,ఆకుల జగదీశ్వరరావు. బి. ఎల్. ప్రకాష్, జి. వెంకటరావు, జి. నీలకంఠ%శీ% తదితరులు పాల్గొన్నారు.

రూ.12కోట్లతో నిర్మించిన సువర్ణముఖి బ్రిడ్జిపై ట్రైల్ రన్

విశాలాంధ్ర-సీతానగరం : పార్వతీపురం నియోజకవర్గంలో కీలకమైన రహదారులు, వంతెనల పనులు త్వరితగతిన జరుగుతున్నాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. శనివారం సీతానగరంలో సువర్ణముఖినదిపై 12కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిపూర్తి కావడంతో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో ట్రైల్ రన్ నిర్వహించారు. 12 కోట్ల రూపాయలతో 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వం లో సువర్ణముఖి నదిపై బ్రిడ్జికి శంకుస్థాపన చేయగా, గత ప్రభుత్వంలో పనులు నిలిచిపోగా, మరలా కూటమి ప్రభుత్వం వచ్చాక బ్రిడ్జి పనులను వేగవంతం చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనసేనలో చేరిన బల్లేరుగూడ గ్రామస్తులు

విశాలాంధ్ర-కురుపాం : తిత్తిరి పంచాయతీ బల్లెరుగూడ గ్రామంలో కురుపాం మండల జనసేన పార్టీ అధ్యక్షులు నేరేడుబెల్లి వంశీ ఆధ్వర్యంలో తిత్తిరి పంచాయతీ మాజీ సర్పంచ్ బిడ్డిక అడ్డాయితోపాటు 80 కుటుంబాలు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆశయాలు, చేస్తున్న అభివృద్ధి, జనసేన పార్టీ నిబద్ధత సిద్ధాంతాలు నచ్చి పార్టీ కండువాలు ధరించి జనసేన పార్టీలో చేరారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నేరేడుబిల్లి. వంశీ, అధికారి అనిల్ ఇకపై అన్ని విషయాల్లో సమస్యలో అండగా ఉంటామని పార్టీ కూడా అండగా ఉంటుందని తెలిపారు. గ్రామ యువకులుఇకపై గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని నాయకులు తెలిపారు. గిరి శిఖర గ్రామాల్లో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ నాయకులు గండిమాని అజయ్‌కుమార్ బిడ్డిక సురేష్, కామేశ్వరరావు పత్తికి మాధవ రాంబాబు నూకరాజు వెంకట్రావు జనసైనికులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనానికి తలుపులు మంజూరుకు గ్రామ వాసి ముందడుగు

విశాలాంధ్ర వార్తకు స్పందించిన దాత రౌతు వాసుదేవరావు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలోని పెదబుడ్డిడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 3లో కేంద్రంలోని తలుపులు ద్వారాలు పూర్తిగా పాడైపోయిన విషయాన్ని 'అధ్వాన్న స్థితిలో అంగన్వాడీ భవనం' శీర్షిక విశాలాంధ్ర పత్రిక నవంబర్ 9న ప్రధానంగా ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. ఈ కదనానికి స్పందించిన గ్రామ వాసి రౌతు వాసుదేవరావు (శ్రీనువాసరావు) స్పందించి ఆ రెండు నూతన జింక్ తలుపులు ద్వారాల తయారీకి అవసరమైన సామాగ్రీ మరియు తయారు చేయడానికి శాశ్వతంగా ఉండేందుకు వీలుగా కావాల్సిన నగదు 30,000/- రూపాయలు వెచ్చించడం జరిగింది. ఈ అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన రెండు తలుపులు తయారు చేయించి వేయడంతో అంగన్వాడీ కేంద్ర నిర్వాహకులు తమ కేంద్రంలోగల రికార్డులకు ఆహార నిల్వలను కేంద్రంలోని ఇతర వస్తువుల భద్రతకు డోకా లేదని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే గుత్తేదారుల నుండి కాసులకు.కక్కుర్తి పడి ఇంజనీరింగ్ అధికారులు నాణ్యతా లోపమైన పనులు గుత్తే దారులు చేసినా పట్టించుకోక పోవడం గమనార్హం. ఇదిలాఉండగా కేంద్రానికి ఉన్న వరండా నాశిరకమైన పనులు చేయడంతో టైల్స్ ముక్కలుగా ఊడి పడి ఉండడం అందునా చిన్నారులు, గర్భిణీలు తరుచూ వస్తూ ఉండడంతో అవి తగిలి పడితే పరిస్థితి ఏంటని ఇది ఎంతవరకు సమంజసమని పలువురు బాహాటంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుయ్య బడుతున్నారు. అయితే తన గ్రామం కోసం స్పందించి ముందుకొచ్చి అంగన్వాడీ కేంద్రానికి ద్వారాలు తలుపులు స్వంత నిధులు వెచ్చించి చేయడంతో రౌతు వాసుదేవరావు (శ్రీనివాసరావు)కు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రేవల్ల రామమూర్తినాయుడు, రౌతు శశిభూషణరావు పదాల వెంకటరమణ కొండాబత్తుల కుమార్ అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మా ఆస్తులతో దేవాదాయ శాఖకు సంబంధం లేదు

అకారణంగా ఆస్తుల అమ్మకాన్ని అధికారులు అడ్డుకుంటున్నారు

విశాలాంధ్ర-సాలూరు : దేవాదాయ శాఖ నుండి వచ్చిన లేఖను అనుసరించి తమ ఆస్థులను అమ్ముకునేందుకు అవకాశం లేదంటూ సబ్ రిజిస్ట్రార్ అనడం సరికాదని అడ్వకేట్ పేర్ల విశ్వేశ్వరరావు, రవ్వా సతీష్‌లు విలేఖరుల ముందు వాపోయారు. తమ ఆస్థులను అమ్ముకుకోకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన చెందారు. తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసేందుకు ఓపి నంబర్ 138/2023 కేసును రిజిస్ట్రార్ బూచిగా చూపిస్తున్నారని వాస్తవానికి ఆ కేసుకు దేవాదాయ శాఖ వారికి సంబంధం లేదన్నారు. దిగువ స్టాండ్ వద్ద ఉన్న ఆస్థిని 2019, 2021లో తాము వేరు వేరుగా కొనుగోలు చేసామన్నారు. ప్రైవేటు భూమి కాబట్టే కొనుగోలు చేసి నాడు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. ఇటీవల వ్యక్తిగత అవసరాల రీత్యా వాటిని అమ్మకానికి పెట్టామన్నారు. ఈ తరుణంలో వాటిని రిజిస్ట్రేషన్ చేయటం కుదరదని రిజిస్ట్రార్ చెప్పడంతో కొనేందుకు ముందుకు వచ్చిన వారు వెనకడుగు వేస్తున్నారు. రిజిస్ట్రార్ చెబుతున్నట్లు ఓపి నంబరు 138/2023 కేసు వలన మా భూముల రిజిస్ట్రేషన్ ఆపడం సరికాదన్నారు. ఎందుకంటే ఆకేసులో దేవాదాయ ధర్మాదాయ శాఖ వారు కోర్టుని ఆశ్రయించలేదని, సాలూరు సువర్చలా సహిత ఆంజనేయ స్వామి వారి ఆలయానికి చెందినదంటూ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి గుంటూరు కోర్టులో కేసు వేశారన్నారు. ఓపి నంబర్ 138 విషయంపై తాము హైకోర్టులో చాలెంజ్ చేయగా జస్టిస్ కిరణ్మయి మండవ స్టే (26882/2025) ఇచ్చారని, కోర్టు ద్వారా ఏవైనా అభ్యంతరాలు వ్యక్తం అయితే తప్ప రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆపకూడదని స్పష్టం చేశారన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పంపిన లేఖకు ప్రాధాన్యత ఇచ్చి రిజిస్ట్రేషన్ ఆపకూడదని, వారికేవైనా అభ్యంతరాలు ఉంటే కోర్టులో ఛాలెంజ్ చేసుకోవాలే తప్ప ఇలా లేఖలు పంపడం,వారు పంపిన లేఖలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఆపడం విడ్డూరంగా ఉందన్నారు. రిజిస్ట్రార్ తీరు వలన మా ఆస్తులను అమ్ముకోవడం కష్టతరం అవుతుందని దీనితో మాకు ఆర్థిక పరమైన నష్టం వాటిల్లుతుందన్నారు. మాకే కాకుండా ప్రభుత్వ ఖజానాకి చేరాల్సిన ఆదాయానికి కూడా గండి పడుతుందని పేర్కొన్నారు. జిల్లా రిజిస్ట్రార్ మా సమస్యపై దృష్టిసారించి తగు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

కలసిపనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

ఎమ్మెల్యే విజయ్ చంద్ర

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలంతా కలసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర కోరారు. శనివారం సీతానగరంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే విజయచంద్ర ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మన అధినేత చంద్రబాబు నాయుడు పాటుపడుతున్నారని, ఆయన ఆశయ సాధనకు మనమంతా పార్టీని నడిపించాలని కోరారు. ముఖ్యంగా త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా అందరూ కలిసిమెలిసి పనిచేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండలటిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత ఆదాయ వనరులు కలిగి ఉండాలి :ఎంపీడీవో

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: ప్రతి పంచాయతీ తనకంటూ సొంత ఆదాయ వనరులు కలిగి ఉన్నప్పుడు మరింత అభివృద్ధి సాధించగలమని అలాగే పంచాయతీకి నిరంతర ఆదాయం లభిస్తుందని అందుకోసం కార్యదర్శులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని ఎంపీడీవో సత్యం సూచించారు. పంచాయితీకు ఆదాయ వనరుల యొక్క ఆవశ్యకతను వివరిస్తూ శనివారం ఒకరోజు శిక్షణ తరగతులు జరిగింది. ఈ సందరరేగా ఎంపీడీవో మాట్లాడుతూ పంచాయితీలు అభివృద్ధి చెందాలంటే ఆదాయం తప్పనిసరి అని కేవలం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే కాకుండా వ్యక్తిగతంగా ప్రతి పంచాయతీకు ఆదాయ వనరులు సమకూర్చుకోవాలని సూచించారు. పంచాయతీ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని వ్యాపార సముదాయాలుగా మార్చుకొని ఆదాయాలను సమకూర్చుకోవాలని అలాగే వివిధ ప్రక్రియ ద్వారా కూడా పంచాయతీకి ఆదాయాలు వచ్చే విధంగా ప్రయత్నించాలన్నారు. కేవలం ప్రజా సంక్షేమం కోసం నిధులు వెచ్చించడమే కాకుండా ప్రజల నుంచి కూడా పంచాయతీకు వనరులు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.

స్వరాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం నాడు గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఎల్విన్ పేట కూడలిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐ.వి.లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వరా?ంధ్ర ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ప్రతినెల మూడవ శనివారం జరిగే స్వఛ్ఛోఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను తెలుసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని, చేతులు ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచించారు. మనం నివసించే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని, స్వరా?ంధ్ర స్వఛ్ఛో ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో భాగస్వామ్యం కావాలని అన్నారు. స్వఛ్ఛో ఆంధ్ర స్వరా?ంధ్ర ప్రతిజ్ఞను చేశారు. ప్లాస్టిక్ వాడకాలను తగ్గించాలని, ప్లాస్టిక్ వాడటం వలన అనేక అనర్థాలు ఉన్నాయని క్యాన్సర్ బారిన పడుతున్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కడ్రక కళావతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు, తోటపల్లి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు ఆరిక జానకి, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, ఎమ్మార్వో శేఖరం, నాయకులు రామారావు, చిన్న, రాజేష్, రాజు, దొరబాబు, ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఖాతా రామారావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : జనసేన సీనియర్ నాయకుడు ఖాతా విశ్వేశ్వరరావు తండ్రి రామారావు స్వర్గస్తులైన సమాచారం తెలుసుకొని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర నా కుటుంబాన్ని ఓదార్చి భౌతికయాన్ని నివాళులర్పించారు. నర్సిపురం గ్రామానికి వెళ్లి ఆయన మృతదేహానికి ఘన నివాళులర్పించారు. విశ్వేశ్వరరావు కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు .ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక ఉన్నతమైన కుటుంబంలో పుట్టి ఉపాధ్యాయునిగా ఎన్నో వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఖాతా రామారావు మాస్టర్ అకాల మరణం చాలా బాధాకరం. స్నేహ స్వభావం కలవారు, మృదుభాషి, ఉన్నత భావాలు కలిగి సున్నిత మనస్తత్వం కలిగివుండేవారు, క్రమశిక్షణ, మంచి నడవడిక కలవారు. అందరిని ఆత్మీయత తో పలకరించే వారు అభివాదనం చూపించేవారు.. వారు లేని లోటు తీర్చలేనిది. మాస్టారు ఆత్మ శాంతించి పుణ్యలోకాలు చేరుకోవాలని, వారి దివ్యమైన ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నాను.

ధాన్యం కల్లం వద్ద రైతుల అవస్థలు : కాంగ్రెస్ పార్టీ నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : జిల్లాలో ధాన్యం రైతుల దైన్యం పట్టదా...? అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. శనివారం మండలంలోని జమదాల గ్రామంలో పర్యటించి, ధాన్యం రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఆ గ్రామానికి చెందిన రైతులు గొర్లి నారాయణస్వామి, ఎం. సతీష్, కలిపిండి అప్పలనాయుడు, దాసరి శంకర్రావు, కర్రీ కృష్ణమూర్తి, దాసరి సింహాచలం, జాగాన అప్పలనాయుడు, సింహాచలం, ఎం. రామకృష్ణ, రెడ్డి సూర్యం, రెడ్డి రామకృష్ణ తదితరులు కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ 40 కేజీలకు బదులుగా అదనంగా మూడు కేజీలు, 43 కేజీలు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గోనె సంచులు ఒక్కొక్కటి రూ.10 లకు రైతులమే కొనుకుంటున్నామన్నారు. అలాగే లారీల అద్దె కూడా తామే చెల్లించుకునే దుస్థితి ఉందన్నారు. బస్తా ఎత్తిన కూలి ఏడు రూపాయలు, దించిన కూలీ 5 రూపాయలు, తూనిక కూలీ ఎనిమిది రూపాయలు చెల్లించాల్సి వస్తోందన్నారు. గత ఏడాది రూ. 3,000 ట్రాక్టర్ అద్దెకు చెల్లిస్తే... రూ. 1,200లు, రూ.1,500 లు చొప్పున ఇచ్చారన్నారు. ఈ ఏడాది జమదాల నుండి జిల్లా చివరకు ఉన్న సీతంపేట మిల్లుకు ధాన్యం పంపించమంటున్నారన్నారు. సమీపంలో మిల్లు కైతే ఒక బస్తాకు రూ. 18 రూపాయలు వరకు లారీ అద్దెకు సరిపోతుందన్నారు. ఇప్పుడు సీతంపేట పంపించమనడంతో ఒక్కో బస్తాకు లారీ అద్దే రూ. 60 రూపాయల వరకు పడుతుందన్నారు. ఇప్పటికే పెట్టుబడులు అధికమై దిగుబడి రాకపోవడంతో సతమతమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులు, పాలకులు ప్రకటనలు గుప్పిస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో అవి అమలు జరగటం లేదని ఆరోపించారు. ఒక్క జమదాల గ్రామంలోనే సుమారు 20వేల బస్తాల ధాన్యం రైతులు కల్లాల్లో నిల్వ పెట్టి లారీల కోసం గత 15 రోజులుగా ఎదురు చూడటం బాధాకరమన్నారు. దీన్ని బట్టి చూస్తే జిల్లాలో ధాన్యము కొనుగోలు పరిస్థితి ఎంత హీనంగా ఉందో అర్థమవుతుందన్నారు. దొంగ భయం, అగ్గి భయంతో రైతులు చలికి వణికిపోతూ కల్లాల్లో ధాన్యం కాపలా ఉండటం బాధాకరమన్నారు. మిల్లర్లు ధాన్యం బియ్యం ముక్కలవుతున్నాయంటూ వంకలు పెడుతూ అధికంగా ధాన్యం అడగటం, ఇవ్వమంటే ధాన్యాన్ని తీసుకువెళ్ళకు పోవడం అన్యాయం అన్నారు. ఈ విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి సారించాలన్నారు. గోనిసంచె, లారీ అద్దె, ఎత్తుడు, దింపుడు, తూనిక కూలి రైతులకు భరించమనటం సరికాదన్నారు. పంట అమ్మకం కానిది రైతులకు డబ్బులు ఎలా వస్తాయన్నారు. క్రిస్టమస్, సంక్రాంతి పండగలు దగ్గర పడుతుండడంతో రైతుల బాధలు వర్ణనాతీతమన్నారు. అలాగే పార్వతీపురం మండలంలో దగ్గరున్న మిల్లుకి ధాన్యం పంపాల్సిన అధికారులు దూరంగా ఉన్న సీతంపేట మిల్లుకు పంపించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అధికారుల పనితీరుకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి కళ్ళము వద్ద నిరసన తెలిపారు. అదనంగా మూడు కేజీల ధాన్యం అధికారులు సాక్షిగా మిల్లర్ల దోపిడీ అన్యాయమన్నారు. తక్షణమే జమదాలతో పాటు జిల్లాలో అన్ని ప్రాంతాలకు అవసరమైన వాహనాలు పంపించని పక్షంలో రైతులు రోడ్డెక్కే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

ముస్తాబు'కు విద్యార్థులు సిద్ధం

ప్రభుత్వ పాఠశాలల్లో ఆరోగ్యం-పరిశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర-అడ్డతీగల : విద్యార్థుల్లో ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రభుత్వం ఈనెల 20వ తేదీ నుంచి "ముస్తాబు" అనే వినూత్న కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి పీ. శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోజువారీ పరిశుభ్రతకు అవసరమైన అద్దం, దువ్వెన, సబ్బు, టవల్, బకెట్, మగ్గు, నెయిల్ కట్టర్ తదితర వస్తువులను సిద్ధం చేసి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడ్డతీగలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం బి. వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పీ. మంగరాజు, ఆనంద్ బాబు పాల్గొని విద్యార్థులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు మంచి ఆరోగ్యానికి బాట వేస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీ నిర్వహింపు

విశాలాంధ్ర-జీ-మాడుగుల : మండలం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ర్యాలీ నిర్వహించడం జరిగింది. తహశీల్దార్ కార్యాలయం నుండి ప్రధాన కూడలి వరకు ఇంధన పొదుపు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిలమెంట్ బల్బులు స్థానంలో ఎల్ఈడీ బల్బులు వాడాలని, తక్కువ విద్యుత్ తో పని చేసే స్టార్ రేటింగ్ ఉన్న విద్యుత్ పరికరాలు ఉపయోగించాలని, అవసరం లేనప్పుడు ఇళ్లలో స్విచ్ లు ఆఫ్ చేయడం విద్యుత్ ఆదా చేసుకోవచ్చని, ఆదా చేసుకోవడం వలన విద్యుత్ బిల్ తగ్గించుకోవడమే కాకుండా సహజ వనరుల్ని భావితరాలకు అందుతుందని అవగాహన కల్పించడం జరిగింది. ఏసీలు, వాటర్ హీటర్లు తక్కువగా ఉపయోగించాలని, ఏసీలు స్థానంలో తక్కువ విద్యుత్‌తో పనిచేసే ఫ్యాన్‌లు ఉపయోగించాలని, వాటర్‌హీటర్లు బదులు గాసోలార్ వాటర్ హీటర్లు ఉపయోగించాలని అవగాహన కల్పించడం జరిగింది. సోలార్ పవర్ ఉపయోగించడం వలన విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడమే కాకుండా సహజ ఇంధన వనరుల్ని పొదుపు చేసుకోవచ్చని అవగాహన కల్పించడం జరిగింది. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో గృహ వినియగదారులకి ప్రభుత్వం సబ్సిడీ ద్వారా సోలార్ ప్లాంట్లు నిర్మించి ఇస్తుందని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీ మాడుగుల తహశీల్దార్ జీ.రాజకుమార్, ఎంపిడిఓ ఎస్. డేవిడ్ రాజు విద్యుత్‌శాఖ ఏఈ శ్రీ యం. వెంకట రమణ జే ఈ పీ. సుబ్రమణ్యం ఎల్ ఐ షాజహాన్ లైన్మన్లు మొహిద్దిన్, జోగిరాజు, ఎల్ వైదొర, విద్యుత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్

వైద్య శిబిరంని ప్రారంభించనున్న భువనేశ్వరి

విశాలాంధ్ర-రంపచోడవరం : ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంపచోడవరం వైటీసీ ప్రాంగణంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిర నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంకి ముఖ్య మంత్రి సతీమణి నారా భువనేశ్వరి ముఖ్య అతిధిగా హాజరై ఈమెగావైద్యశిబిరాన్ని ప్రారంభించునున్నారు ఈ శిబిరంలో అనేక వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించనున్నారు. ఇప్పటికే గత వారం రోజులు గా ఏజెన్సీ మొత్తం మైకుల ద్వారా ప్రచారం చేశారు. పెద్ద సంఖ్య లో ప్రజలు ఈ వైద్య శిబిరంకి వచ్చేలా ఇప్పటికే అధికారులు భోజనం సౌకర్యం తో పాటు అన్ని ఏర్పాట్లు చేశారు. వైద్య శిబిరం జరగనున్న వైటీసీ ప్రాంగణం చుట్టూ పక్కల అన్ని ప్రాంతాలలో పోలీసులు ముందస్తు తనిఖీలు నిర్వహించారు. వైటీసీ ప్రాంగణంతో పాటు భువనేశ్వరి ప్రయాణించే రహదారి మొత్తం పోలీస్ బలగాలు మొహరించాయి. ఈమెగా మెడికల్ క్యాంపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగనుంది. స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికే వైటీసీ ప్రాంగణంలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ క్యాడర్ తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు సీతం శెట్టి వెంకటేశ్వర్లు, బాబురమేష్, వంతల రాజేశ్వరి హాజరుకానున్నారు.

ఘనంగా జరిగిన గోదాదేవి పల్లకీ ఊరేగింపు

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామిశ్రీవేణుగోపాలస్వామి ఆలయాల్లోశనివారంనాడు ధనుర్మాసపూజలలో బాగంగా గోదాదేవి పల్లకీ సేవలను ఘనంగా నిర్వహించారు. స్వామివారిని ఆలయ ధర్మకర్త దంపతులు చెలికాని వెంకట గోపాలకృష్ణ భారతిలు తెచ్చిన పూలతో అలంకరించిన తీరు అందరినీ ఆకట్టుకునేలా అర్చకులు శ్రీనివాసాచార్యులు చేశారు.శనివారం నగర సంకీర్తన, మేలుకొలువు కార్య కార్యక్రమాలుతోపాటు పల్లకీ ఊరేగింపును భక్తి శ్రద్ధలతో నిర్వహించామని ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజా చార్యులు, టీటీడీ పారాయణకర్త శ్రీనివాసరావు తెలిపారు.వారితోపాటు కె.మురారి,పవణ్ కళ్యాణ్ ఆచార్యులు, విహారి, ప్రసాద్,మనోజ్, శ్రీకర్ ఆచార్యులు తదితర అర్చకులుపాల్గొనిస్వామివారితీర్థప్రసాదాలుఅందజేశారు.దీంతోపాటు9వారాలుదిగ్విజయంగాముదుపులపూజలుపూర్తిచేసుకున్నభక్తులుపెద్దఎత్తున వారికుటుంబసభ్యులతో కలిసి విచ్చేసి పూజలుచేసి వారీముదుపులుతీసుకునిసింహాచలంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి తరలి వెళ్లారు. ఇదిలా ఉండగా లచ్చయ్యపేట గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కూడా ధనుర్మాస వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.

చిలకలపల్లి లెప్రసీ ఆస్పత్రిలో ప్రత్యేక మహిళావార్డు ప్రారంభం

విశాలాంధ్ర-బలిజపేట : చిలకలపల్లి లెప్రసీ హాస్పిటల్ నందు కుష్టు వ్యాధిగ్రస్తుల కొరకు నిర్మించిన ప్రత్యేక మహిళా వార్డును శనివారం నాడు వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ కే పద్మావతి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన అందరికీ ప్రభుత్వం ఉచితంగా శాస్త్ర చికిత్స అందించడమే కాకుండా 12 వేల రూపాయలు వారికి అందజేయడం జరుగుతుందని, ప్రత్యేకంగా సదరం పత్రం లేకుండానే 6000 పింఛను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి పట్ల అపోహలు వీడి మచ్చలు ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్ష చేయించుకొని వెంటనే చికిత్స పొందాలని కోరారు. జిల్లాలో కుష్టు వ్యాధి పైన జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. సిబ్బంది అందరూ ఖచ్చితంగా కుష్టు వ్యాధిగ్రస్తులకు ఇంటి వద్దనే ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో నేర్పాలని సూచించారు. ఫిజియోథెరపీ కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ భాస్కరరావు ప్రారంభోత్సవం చేశారు. రోగులందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. లెప్రసీ హాస్పిటల్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కే పద్మావతి సందర్శించారు. అన్ని రికార్డులు పరిశీలించి ఇకనుండి ప్రతి రికార్డ్ డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. రోగులందరికీ ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ తప్పనిసరిగా అభా ఐడి తో జనరేట్ చేసి వారి వివరాలు అందులో నమోదు చేయాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం సంబంధించిన మైక్రో యాక్షన్ ప్లాన్, వ్యాక్సిన్, ఆన్లైన్ యాప్ ద్వారా నమోదు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లా కుష్టి వ్యాధి నియంత్రణ అధికారులు డాక్టర్ రాణి, డాక్టర్ మంతిని వినోద్ కుమార్ , డాక్టర్ శ్రీకాంత్ డిపిఎమ్ఓ డాక్టర్ రఘుకుమార్, అంధత్వ నివారణ అధికారి డాక్టర్ కౌశిక్ బలిజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కిరణ్మయి,డాక్టర్ మాధురి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడ్డ వైసీపీ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జి.మాడుగుల : జిమాడుగుల పంచాయతీ కరకాపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త ఎం రాంబాబు.ను శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు బిపరామర్శించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ బ్నిఇటీవల పాడేరు లో నిర్వహించిన కోటి సంతకాల ప్రజా ఉద్యమ ర్యాలీలో పాల్గొని గ్రామానికి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. అదేరోజు విషయం తెలిసినప్పటికీ విజయవాడలో పార్టీ అధినేతతో కలిసి గవర్నర్ కార్యక్రమంలో ఉండటంతో తిరిగి వచ్చి శనివారం కరకాపల్లి గ్రామానికి చేరుకుని ఆయనను పరమర్శించారు. వైద్య ఖర్చులకు నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు. త్వరగా కోలుకొని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాక్షించారు. బిపరామర్శించిన వారిలో జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, పాలమామిడి సర్పంచ్ రామకృష్ణ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గబ్బాడ శేఖర్, వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాంగి ఆంధ్రయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అడపా బాబూరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రశాంత్, సోషల్ మీడియా నియోజకవర్గ డిజిటల్ మేనేజర్ అనిల్, తదితరులు ఉన్నారు.

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పటిష్టం గా అమలు చేయాలి

విశాలాంధ్ర-కురుపాం: మండలం లోని 20 సచివాలయాల పరిదిలోని గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పటిష్టం గా అమలు చేయాలని ఎంపీడీవో జె.ఉమామహేశ్వరి సూచించారు. శనివారం ఉదయం ఎంపీడీవో ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు పారిశుద్ధ్యం పట్ల తీసుకో వలసిన జాగ్రత్తలు అవగాహన కల్పించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పట్ల పంచాయతీ లు అప్రమత్తంగా ఉండాలన్నారు సూచించారు. ఈఓఆర్డీ రమేష్ బాబు ,ఎంఈఓ సత్యనారాయణ ,వెలుగు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా చల్లంగి అచ్యుత్ నియామకం

విశాలాంధ్ర-జీకే వీధి : జీకే వీధి మండలం నుంచి భారతీయ జనతా పార్టీలో సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తున్న చల్లంగి అచ్యుత్‌కు పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయనను బీజేపీ గిరిజన మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.ఈ నియామకంతో జీకే వీధి మండలంతో పాటు జిల్లా బీజేపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. పార్టీకి విధేయుడిగా పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలు, నియమాలకు కట్టుబడి సేవలందిస్తానని చల్లంగి అచ్యుత్ తెలిపారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్ నాయకత్వంలో, జిల్లా అధ్యక్షులు మతం శాంత కుమారి అధ్యక్షతన, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ తన సేవలను గుర్తించి ఈ స్థాయి బాధ్యతలు అప్పగించడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ సందర్భంగా జీకే వీధి మండల బీజేపీ కార్యకర్తల తరపున రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవన్ కి చల్లంగి అచ్యుత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన నూతన అరకు పార్లమెంటు టీడీపీఅధ్యక్షురాలు

విశాలాంధ్ర-పార్వతీపురం: ఇటీవల అరకు పార్లమెంటు టిడిపి అధ్యక్షురాలుగా నియమించబడిన తేజోవతి పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను శనివారంనాడు మర్యాదపూర్వకంగా ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఆమెకు ఎమ్మెల్యే బోకేను అందజేసి అభినందనలు తెలిపారు. నియోజకవర్గ టిడిపి నాయకులు పలువురు ఆమెను కలిసి అభినందించారు.

స్వమిత సర్వే తదితరంశాలపై శిక్షణ

విశాలాంధ్ర- సీతానగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వమిత సర్వే, పలు పంచాయతీ అంశాలపై డిడిఓ రమేష్ రామన్ శిక్షణ ఇచ్చారు.పంచాయితీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లుకు, సర్వేయర్స్ కు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు, వీఆర్వోలకు అంశాలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో మరిశర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ:నియోజకవర్గ ఇన్చార్జి బత్తిన

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: కాంగ్రెస్ పార్టీను మరింత బలోపేతం చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు కార్యకర్తపై ఉందని ఇందులో భాగంగానే ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పార్వతిపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిని మోహన్ రావు అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షులు తెల్ల గౌరీ శంకర్రావు, నాయకులతో కలిసి శనివారం మండలంలోని సంఘం వలస గ్రామంలో పర్యటించారు. గ్రామంలో అంగన్వాడి ప్రతినిధులను కలసి ప్రభుత్వము బాలలకు ఇస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు . అలాగే సంఘము వలస రోడ్డు గోతులమయంతో ఉండడం ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు రాకపోకలకు అంతరాయం గా ఉన్న రోడ్లను మరమ్మతులు చేయవలసిందిగా రోడ్డు పరిస్థితి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, నియోజకవర్గం ఓబీసీ అధ్యక్షులు సిరసపల్లి శ్రీనివాసరావు, రాయల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏలో స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర -సీతంపేట: ఐటీడీఏ లో శనివారం ఐటీడీఏ అధికారులు సిబ్బంది ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారాలను తొలగిస్తూ పరిశుభ్రం చేస్తూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిబ్బంది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఈఈ పీ రమాదేవి, డిడి అన్నదొరై, ఏవో సునీల్, సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మనరావు, ట్రైబుల్ వెల్ఫేర్ సూపర్డెంట్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో పల్స్ పోలియో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-బెలగాం : డిసెంబర్ 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా వ్యాప్తంగా అవగాహన ర్యాలీ, కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన పల్స్ పోలియో అవగాహన ర్యాలీలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. వై. విజయమోహన్, జిల్లా ఆర్.బి.ఎస్.కె అధికారి డా. టి. జగన్ మోహనరావు, వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. జిల్లా ఆసుపత్రి నుండి అవగాహన నినాదాలతో ప్రారంభించారు. కార్యక్రమంలో డిఐఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ ఆదేశాలు, సూచనలతో జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణకు సన్నద్ధం చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో, మారుమూల ప్రాంతాల్లో విస్తృత ప్రచారం చేయడం జరిగిందనీ, వివిధ శాఖల సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. జిల్లాలో ఐదేళ్ల వరకు ఉన్న 99,507 మంది పిల్లలకు ఆదివారం పోలియో చుక్కలు వేస్తున్నామని, ఇందుకు గాను 905 బూత్ కేంద్రాలు, 19 రవాణా కూడలి ప్రదేశాల్లో, 42 సంచార బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏదైనా కారణాలచే ఆదివారం చుక్కలు వేయబడని వారికి 22,23 తేదీల్లో ఇంటింటి సర్వేలో సిబ్బందిచే వేస్తామన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్.బిఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, వైద్యాధికారులు డా. లావణ్య, డా. రవిచంద్ర, డా. గణేష్, సూపర్వైజర్లు పుష్ప, ఇందిర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు సర్వంసిద్ధం

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నేడు 0నుండి 5 సంవత్సరాల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వైద్యాధికారులు డాక్టర్ ఉషారాణి, పావని, శ్రీకాంత్ లు తెలిపారు. అన్నిచోట్ల, రైల్వే స్టేషన్ ల వద్ద, బస్ స్టేషన్ వద్ద, ఇటుక బట్టీలు వద్ద, సచివాలయం వద్ద పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. సీతానగరంలో 2700 లక్ష్యం కాగా, పెదంకలాం పరిధిలో 2400 లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓలు ఎస్వీ రమణ, సూర్యనారాయణలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన పొందాలి

విశాలాంధ్ర -పాచిపెంట: మహిళలు స్వశక్తితో ఎదిగి ఆర్థిక స్వావ లంబన పొందడం కోసమే మహిళలకు కుటీర పరిశ్రమల స్థాపన కోసం ఉచిత శిక్షణ ఇస్తున్నామని 15 నుండి 20 మంది మహిళలు ఒక గ్రూపుగా ఏర్పడితే బిస్కెట్స్ పచ్చళ్ళ సలాడ్లు వంటి తయారీ పై శిక్షణ ఇస్తామని రాస్తకుంట బాయ్ కృషి విజ్ఞాన కేంద్ర హోమ్ సైన్స్ శాస్త్రవేత్త ఉమాజ్యోతి అన్నారు కాబట్టి తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు పాల్గొన్నారు.

సాసా కార్యక్రమ లక్ష్యాన్ని నెరవేర్చండి

విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి మూడో శనివారం ప్రభుత్వ లక్ష్యాల మేరకు గ్రామాల్లో పరిశుభ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని 35 గ్రామపంచాయతీలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలోడిడిఓ రమేష్ రామన్ ఈకార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో మరిశర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.